# వారం వ్యవధిలో 194 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

## 11,60,000 జరిమానా విధించిన సంబంధిత కోర్టులు

## సీపీ సాయిచైతన్య వెల్లడి



నిజామాబాద్ క్రైం , బతుకమ్మ : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గడిచిన వారం రోజుల్లో 194 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా వారికి రూ.11, 60,000 జరిమానాను సంబంధిత కోర్టులు విధించినట్లు పోలీస్ కమిషనర్ సాయిచైతన్య వెల్లడించారు. ఈ నెల 1 నుంచి 5వ తేది వరకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని లా అండ్ ఆర్డర్ , ట్రాఫిక్ పి.ఎస్ లలో గడిచిన వారంలో డ్రంకన్ డ్రైవ్ లో 194 మంది పట్టుబడగా వారిని నిజామాబాద్, బోధన్, అర్మూర్ కోర్టులలో వారిని హాజరు పర్చగా ఇందులో ఆరు మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని మిగిలిన వారికీ 11,60,000/- జరిమానా విధించనైనది. కమిషనరేట్ పరిధిలో చేసిన తనిఖీలలో అధిక మొత్తంలో తాగి వాహనాలు నడిపి పోలీస్ వారికి పట్టుబడటం జరిగిందన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా సీపీ వాహనదారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనా దారులు వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని, డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన వారి లైసెన్స్ 6 నెలల పాటు సస్పెండ్ చేయబడునని, మద్యం తాగి వాహనం నడిపి అనుకోని రోడ్ ప్రమాదం జరిగినట్లయితే ఇన్సూరెన్సు లభించదన్నారు. మైనర్లు తాగి వాహనం నడిపి పోలీస్ వారికి దొరికినట్లైతే మైనర్,వెహికల్ ఓనర్ పైన ఛార్జ్ షీట్ నమోదు చేయబడును అలాగే జైలు శిక్ష విధించే అవకాశం కలదన్నారు. ఒక సారి కంటే ఎక్కువ సార్లు పట్టుబడినట్లయితే జైలు శిక్ష విధించబడునన్నారు. మోటర్ వెహికల్ యాక్ట్ 1989 (చట్టం సవరణ - 2019) అమలులో ఉన్నందున డ్రంక్ అండ్ డ్రైవ్ లో మొదటిసారి పట్టుబడినట్లయితే 10,000/- జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా జరిమానా తో పాటు జైలు శిక్ష విధించబడును. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండోసారి పట్టుబడినట్లైతే 15,000జరిమానా లేదా జైలు శిక్ష లేదా జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడునన్నారు.

# కాంగ్రెస్ ఒక్క హామీ సంపూర్ణంగా నెరవేర్చలేదు

మోర్తాడ్ మండల కేంద్రంలోని లలిత గార్డెన్ లో జరిగిన సభ్యత్వ నమోదు, సార్ అవగాహన, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణ మాఫీ విషయంలో దేవుళ్లపై ఒట్లు వేసే మాట తప్పినందుకు ఇప్పుడు అదే దేవుళ్ళ దగ్గరికి వెళ్లి ఆయా గుడులకు నిధులు ఇస్తూ ప్రాయాచిత్తం చేసుకోవడానికి నిధులు ఇస్తున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి ఎద్దేవా చేసారు. గత కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో చేసిన అప్పు కేవలం రూ. 4 లక్షల కోట్లు మాత్రమే. ఆ అప్పుతో కాళేశ్వరం లాంటి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు, చెక్ డ్యామ్ లు,75 వేల కోట్ల రైతుబంధు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు, 24 గంటల ఉచిత విద్యుత్, అలాగే రూ. 200 పెన్షన్ను రూ. 2,000కు పెంచారు, కళ్యాణలక్ష్మి కింద రూ. 1,00,116 అందించారు, గొర్రెల పంపిణి , చేపల పంపిణీ, చేనేత, బీడీ కార్మికులకు చేయూత,మైనారిటీల, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వెయ్యి గురుకుల పాఠశాలలు నిర్మించి తెలంగాణను ఆదర్శంగా నిలిపారు. కేసీఆర్ అప్పు చేసి తెలంగాణలో సంపదను, ఆస్తులను సృష్టించారున్నారు. కేసీఆర్ అప్పులు చేశారని విమర్శిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాల స్వల్ప కాలంలోనే ఏకంగా రూ. 4



లక్షల కోట్లు అప్పు చేశారని మరి ఈ రూ. 4 లక్షల కోట్ల అప్పుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ చేసిన అప్పులు పరిధిలోపలే ఉన్నాయి కాబట్టి ఆ అప్పులతో రాష్ట్ర ఆస్తులను పెంచారు కాబట్టే, ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వానికి కొత్తగా 4 లక్షల కోట్ల అప్పులు పుట్టాయని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో మహిళలకు తులం బంగారం ఇస్తామని,మహిలలకు ప్రతి నెలా రూ. 2,500 ఇస్తామని, రూ. 2,00,000 రుణమాఫీ చేస్తా మని, రూ. 15,000 రైతు భరోసా ఇస్తామని, పెన్షన్లను రూ. 4,000కు పెంచుతావ ని నమ్మబలికి మోసం చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు తప్పుడు పద్ధతుల ద్వారా బీఆర్ఎస్ అనుకూల ఓట్లను తొలగించేందుకు కుట్రలు చేసే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. మన ఓట్లను కాపాడుకోవడంతో పాటు, కొత్త ఓట్లు చేర్పించడం, ఎక్కడా డూప్లికేట్



చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ అస్థిత్వాన్ని , రాష్ట్ర ప్రయోజనాలను కాపాడగల నాయకత్వం కేసీఆర్ అని తెలంగాణకు ఆయనే శ్రీరామరక్ష అని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకుని గ్రామాలు, వార్డులు, బస్తీల స్థాయిలో విస్తృతంగా సభ్యత్వాలు నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సభ్యత్వ నమోదు జిల్లా ఇంచార్జ్ వీజీ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్ రెడ్డి, హన్మంత్ షిండే, జజాలా సురేందర్, నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ దావ వసంత, రాజారామ్ యాదవ్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, బూత్ స్థాయి ఏజెంట్లు మరియు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మున్నూరు కాపు విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానం

## ముఖ్య అతిథిగా హాజరుకానున్న రాష్ట్ర చైర్మన్ మున్నూరు కాపు కార్పొరేషన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : తెలంగాణ మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం (ఇందూరు) నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్మీడియట్,ఈపీసీఈటీ, జెఈఈ అడ్వాన్స్ లో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేయనున్నట్లు సంఘం అధ్యక్షులు తోట రాజశేఖర్ తెలిపారు. ఈ నెల 7న ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర చైర్మన్ మున్నూరు కాపు కార్పొరేషన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పటేల్ హాజరై పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతి యేడాదిలాగే ఈ ఏడాది సైతం ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు.ఇప్పటికీ పలువురు విద్యార్థిని విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని వారితో పాటు ఈసారి క్రీడారంగంలోనూ సత్తాను చాటిన వారికి సైతం సత్కారం అందించాలని నిర్ణయించామన్నారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం 2025-26లో క్రీడల్లో జాతీయస్థాయిలో ప్రతిభ చాటిన వారు తమ వివరాలను జిల్లా కమిటీకి అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులు నిజామాబాద్ మాజీ మేయర్, జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ధర్మపురి సంజయ్ , రాష్ట్ర ప్రభుత్వ అధ్యక్షులు డాక్టర్ బాల శ్రీనివాస్ పటేల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటియాల వెంకట కిషన్ పటేల్ లు హాజరుకానున్నట్లు తెలిపారు. కావున నిజామాబాద్ పట్టణం, జిల్లాలోని మున్నూరు కాపు ఉద్యోగులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాం. ఇప్పటికీ పేరు నమోదు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమానికి తమ తల్లిదండ్రులతో విచ్చేసి సత్కారాన్ని అందుకోవాల్సిందిగా కోరారు. ఇతర వివరాలకు అధ్యక్షులు తోట రాజశేఖర్ పటేల్ 9440815010, ప్రధాన కార్యదర్శి 9440533422, కోశాధికారి బాశెట్టి సురేష్ కుమార్ పటేల్ 9849004942కు సంప్రదించాలన్నారు.

# నూతన ఎస్సైని సన్మానించిన సర్పంచులు

ఇందల్వాయి,బతుకమ్మ : ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై సుమలతను సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు బాదావత్ సుధర్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్సై సుమలతను శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్సై సుమలత మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచులు,ఉపసర్పంచులు గ్రామ పాలకవర్గాలు,తమకు సహకరించాలని సూచించారు. గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు.ఏదైనా సమస్యలు ఉంటే తక్షణమే సమస్యను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీనిని ఎవరైనా ధిక్కరించినట్లయితే చట్టం తన పని తను చేసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బాదావత్ సుదర్శన్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి నవీన్ గౌడ్,వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు పాల్గొన్నారు.




# పీపీ గ్రామంలో ఇళ్ళు తగలబెట్టిన స్థలాన్ని పరిశీలించిన సీపీ



ఆర్మూర్, బతుకమ్మ : ఆర్మూర్ మండలంలోని పిప్రి గ్రామంలో ఇల్లు తగలబెట్టిన సంఘటన స్థలానికి పోలీసు కమిషనర్ సాయిచైతన్య చేరుకుని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో శుక్రవారం జరిగిన పూర్తిగా దగ్ధమైన రాజమాల్లు నివాస గృహాన్ని పరిశీలించిన సీపీ ఘటనకు సంబంధించిన అన్ని అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు , బాధిత కుటుంబ పరిస్థితిపై క్షుణ్ణంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా బాధితుడు రాజమాల్లు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి , బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి , అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోందని తెలిపారు.ఈ సందర్భంగా ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి , ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ సత్యనారాయణ గౌడ్ లు పాల్గొన్నారు.



# ఇద్దరు ఎస్సైల బదిలీ

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలో ఇద్దరు ఎస్సైలను బదిలీ చేస్తూ పోలీసు కమిషనర్ సాయిచైతన్య ఉత్తర్వులు జారీ చేశారు. మూడు రోజుల క్రితం జరిగిన బదిలీల్లో భాగంగా రెండవ టౌన్ ఎస్సైగా నియమితులైన సందీప్ ను ఆరో టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తూ అక్కడ ఉన్న ఉన్న యాదగిరి గౌడ్ ను రెండవ టౌన్ కు ట్రాన్స్ఫర్ చేశారు.




# పిప్రిలో ఇంటికి నిప్పుపెట్టిన వ్యక్తి అరెస్టు

ఆర్మూర్, బతుకమ్మ : జిల్లాలో సంచలనం రేపిన ఆర్మూర్ పట్టణంలోని పిప్రిలో ఇంటికి నిప్పుపెట్టిన కేసులో వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఆర్మూర్ సిఐ సత్యనారాయణగౌడ్ తెలిపారు. పిప్రికి చెందిన రాజమల్లు అదే ప్రాంతానికి చెందిన అబ్దుల్ కు 2009లో రూ.5 లక్షల అప్పు ఇచ్చాడు. ఆరు నెలల క్రితం అసలు చెల్లించిన అబ్దుల్ వడ్డీ కోసం రూ.2 లక్షల చెక్కును రాజమల్లుకు ఇచ్చాడు. దానినీ 8 నెలల తర్వాత డ్రా చేసుకోవాలని సూచించాడు. అయితే రాజమల్లు తన అవసరాల నిమిత్తం రూ.75 వేలు డ్రా చేశాడు. దాంతో ఆగ్రహించిన అబ్దుల్ పెట్రోల్ క్యాన్ తో రాజమల్లు ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులు ఇంట్లో ఉండగానే పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ ఘటనలో రాజమల్లు భార్య, కొడుకు స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శనివారం జిరాయత్ నగర్ లోని అబ్దుల్ ను పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.